క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

చిట్యాల : పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు చిట్యాల ఎంపీడీఓ బి.లాజర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కనగల్ : ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మమత సోమవారం ఒక ప్రకటలో తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని సకాలంలో పరీక్షలకు హాజరు కావాలన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి సోమవారం తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం.. 7,8,9,10 తరగతుల ప్రవేశ పరీక్ష అదేరోజు మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

గుర్తింపు కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని వినతి

నల్లగొండ టౌన్ : నాదస్వర డోలు కళాకారులకు గుర్తింపు కార్డులు, 55 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్లు, రుణాలు అందజేయాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లో సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు జిల్లా నాదస్వర డోలు కళాకారులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాదస్వర డోలు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్, కోశాధికారి దోమల నాగరాజు, సభ్యులు షేక్ రఫీ, దాసరి శంకర్, దాసరి మధుసూదన్, నర్సింగ్‌యాదయ్య, రాములు పాల్గొన్నారు.

టెండర్లు పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్ : మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికుల ఏజెన్సీ టెండర్లు పూర్తి చేయాలని కోరుతూ సోమవారం ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ టెండర్లు వేసి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ పూర్తి చేయకపోవడం వల్ల పెంచిన వేతనాలను కార్మికులు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండీ.జకీర్, ఎస్కె జమీర్, అండాలు, విజయ, ఉమ, చంద్రమ్మ, కోటేశ్వరి, శిల్ప, సంధ్య, రేణుక, కృష్ణవేణి, సైదమ్మ, అన్నపూర్ణ, మంగమ్మ, జానయ్య, శీను పాల్గొన్నారు.

మహాదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మహాదీక్షను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో దీక్ష పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిరణ్, సిరాజ్, కుమార్, నరేష్, కార్తీక్, రాము, యాదగిరి, భరత్, ప్రసాద్, చరణ్, శ్రీకాంత్, పవన్, మల్లేష్, వినీత్, శంకర్, రాఘు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : పట్టణంలోని పదో వార్డుకు చెందిన మంచాల ఎల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సోమవారం అతడిని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ నాయకులు సిలివేరు శేఖర్, జిట్ట చంద్రకాంత్, దాసరి నర్సింహ, జయారపు శివ, చిత్రగంటి ప్రవీణ్, గండమల్ల శంకర్, మంచాల గణేశ్, దాసరి శ్రీను ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని శ్రీ కృష్ణనగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని 28వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోగుల శ్రీనివాస్‌యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు సత్తయ్య, వెంకన్న, నరేష్, సైదమ్మ, నర్సమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సర్వే

చిట్యాల : నిపుణ్ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ఎస్‌సీఈఆర్‌టీ(స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్), ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ఆధ్వర్యంలో సేవ్ ది చైల్డ్ సంస్థ ప్రతినిధి సంపత్ సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, విజయలక్ష్మి, వనజ, శ్రీదేవి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, ఎస్ఎంసీ చైర్మన్ గోలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోతులతో ప్రజల బెంబేలు !

- గుంపులుగా ఎగబడి పంటలు ధ్వంసం చేస్తున్న వానరాలు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- నివారించాలని వేడుకోలు



కొత్తపేటకు వెళ్లే దారిలో కోతుల గుంపు

కేతేపల్లి : మండలంలోని కొత్తపేట, కేతేపల్లి, గుడివాడ తదితర గ్రామాల్లో వానరాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆయా గ్రామాలకు ఐదేళ్ల క్రితం ఎక్కడి నుంచో పదుల సంఖ్యలో గుంపులుగా వచ్చిన కోతులు నేడు వందల సంఖ్యలో పెరిగాయి. గుంపులుగా వస్తున్న కోతులు ఏకంగా ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. గ్రామాల్లో పెంకుటిళ్లపై పెంకులను తొలగించి బీభత్సం సృష్టిస్తున్నాయి. పైకప్పులను సరిచేసేందుకు వేల రూపాయలు ఖర్చు అవుతోందని యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల పెరట్లో పెంచుకుంటున్న పండ్లు, పూలు, కూరగాయల మొక్కలను పీకివేయడంతోపాటు కుండీలను ధ్వంసం చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. వాటి బాధ భరించలేక ఎప్పుడూ తలుపులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. కోతుల భయంతో కొంతకాలంగా ఇంటి పెరట్లో పూలు, కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేయడం మానేశారు.

ఇంటి పైకప్పులు తొలగిస్తున్న కోతులు

ఆదమరిస్తే కోతులు ఇళ్లల్లో దూరి సామగ్రి ఎత్తుకెళ్తున్నాయి. ఆ సమయంలో వారించబోయిన ప్రజలపై కోతులు దాడి చేసి గాయపరుస్తున్నాయి. కనీసం దుకాణాల నుంచి వంట సామగ్రి తీసుకురావడం కష్టంగా మారింది. చేతిలో వస్తువులున్న సంచులను వెనకాల నుంచి వచ్చి లాగేసుకుంటున్నాయి. ఇంటిపై కప్పులపై ఉంచిన నీటి ట్యాంకులు, డిష్ టీవీ యాంటీలను ధ్వంసం చేస్తున్నాయి. వ్యవసాయ భూములపై దాడులు చేసి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. వ్యవసాయ బావుల వద్ద ఉన్న తాటిచెట్లకు బిగించిన కల్లు లొట్లను పగులగొడుతున్నాయని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కోతుల బారినుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

చంటి పిల్లలను గాయపరుస్తున్నాయి



మా గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. సమయం దొరికితే చాలు ఇళ్లలో దూరి దొరికిందల్లా ఎత్తుకుపోతున్నాయి. ఇళ్ల తలుపులు తెరిచి ఉంచాలంటే దడ పుడుతుంది. చంటి పిల్లలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. కోతులను పట్టించి ఇక్కడ నుంచి తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– భద్రయ్య, కొత్తపేట

పంటలను ధ్వంసం చేస్తున్నాయి



కోతులు గుంపులుగా వచ్చి కోత దశలో ఉన్న పంటలను ధ్వంసం చేస్తున్నాయి. వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తే రైతులపై దాడులు చేస్తున్నాయి. పంట కోసేంత వరకు వంతులవారీగా రైతులందరం పంటచేల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు కాపలా కాస్తున్నాం. కోతుల బారి నుంచి రక్షించాలి.

– ముండ్ల మల్లయ్య, రైతు, కేతేపల్లి

సోమన్న సేవలు మరువలేనివి

కట్టంగూర్ : మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కట్టంగూర్ మాజీ సర్పంచ్ కాపుగంటి సోమన్న చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జీపీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సోమన్న విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సర్పంచ్ చెనగోని సతీష్, రెడ్డిపల్లి సాగర్, కాపుగంటి శ్రీనివాస్, చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి, వార్డు సభ్యులు కాపుగంటి గోపి, పాడిచేటి శ్రీకాంత్, నాయకులు లక్ష్మీకాంత ఆనంద్, నరేష్, నాగేష్, శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు



పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలకు నిరసనగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి నేపథ్యంలో నకిరేకల్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయినవారికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ సంఘీభావం తెలిపారు. అరెస్టయినవారిలో నాయకులు ముద్దం విజయ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్, వంటిపాక నక్షత్, దైద సురేష్, నల్గొండ మహేష్, సాయి తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో గొర్రెపిల్ల మృతి

మునుగోడు : మండలంలోని కల్వలపల్లి గ్రామంలోని మూగజీవాలపై కుక్కల దాడి అధికమైంది. గత ఆదివారం ఓ రైతుకు చెందిన గేదె దూడపై కుక్కలు దాడిచేసి చంపేయగా, సోమవారం మరో రైతుకు చెందిన గొర్రె పిల్లపై దాడిచేసి చంపేశాయి. దీంతో కుక్కలు గ్రామంలోని చిన్నారులపై దాడి చేస్తాయేమోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో కుక్కలను నివారించాలని వేడుకుంటున్నారు.

ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా వెంకటేశ్వర్లు

నకిరేకల్ : మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా నకిరేకల్‌కు చెందిన అర్రూరి వెంకటేశ్వర్లును ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడి నియామకం రద్దు

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా జేరిపోతుల భారత్‌గౌడ్‌ను భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఈ నెల 8వ తేదీన నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ కమిటీని రద్దు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుమతి పొందిన అనంతరం నూతన కమిటీలు నియమిస్తామన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

మర్రిగూడ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని కొండూరు సర్పంచ్ కుంభం నర్సమ్మమాధవరెడ్డి అన్నారు. సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారికి పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాకొండ శోభ, ఆశ కార్యకర్తలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.



అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్ నర్సమ్మ

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

నల్లగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు రైతులు 50శాతం వరి పంట కోశారని, అయినా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సంబరాలు జరుపుకుంటున్నారని విమర్శించారు. పలువురు అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ పదేళ్లలో సుమారు 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేసీఆర్ రైతు వ్యతిరేకిగా మారారని అన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ.10వేలు ఇవ్వాలని, రైతు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పన్నాల గోపాల్‌రెడ్డి, టీడీపీ నల్లగొండ ఇన్‌చార్జ్ ఎల్వీ యాదవ్, తేలు రవి, దుడుకు లక్ష్మీనారాయణ, పర్వతాలు, అంజయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్, జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్, వైస్ ఎంపీపీ జిల్లేపల్లి పరమేష్, కౌన్సిలర్లు జానయ్య, రవి, బొజ్జ శంకర్, కరుణాకర్‌రెడ్డి, ఆదిమల్ల శంకర్, పనస శంకర్‌గౌడ్, తుమ్మల లింగస్వామి, అల్లి సుభాష్‌యాదవ్, ఇబ్రాహీం, బొంత వెంకటయ్య, జాన్‌రెడ్డి, జూకూరు రమేష్, బద్దం సుధీర్, వెంకటరెడ్డి, గౌతమ్, మదన్, శివ, సూరెడ్డి సరస్వతి, భాగ్య, సుజాత, జయమ్మ, పోలె జయ, గిరి, సర్పంచ్‌లు షబ్బీర్, వెంకన్న, మహమూద్ పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

ఎండిపోతున్న హరితహారం మొక్కలు

చండూరు : హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు లక్షలు వెచ్చించి 7 విడతలుగా ప్రతి ఊరిలో రోడ్ల వెంట మొక్కలు నాటించారు. అధికారుల పర్యవేక్షణ లోపం, పంచాయతీ పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా ఆ మొక్కలు ఎండిపోతున్నాయి. చండూరు, గట్టుప్పల మండలాల పరిధిలో అనేక గ్రామాల్లో మొక్కలు బాగా ఎదిగాయి. కానీ ప్రస్తుతం వేసవి కాలంలో ఆ మొక్కలకు నీరు పోయకపోవడంతో ఎండిపోతున్నాయి. ఎదిగిన మొక్కలు ఎండుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కలకు నీరు పోసేందుకు గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ట్యాంకర్లను ఏర్పాటు చేసింది. కానీ పంచాయతీవారు నీరు పోయడం మాత్రం మరిచారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు స్పందించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గట్టుప్పల నుంచి తేరట్‌పల్లి వెళ్లే దారిలో ఎండిపోతున్న మొక్కలు

రాజ్యాంగాన్ని ఐక్యంగా రక్షించుకుందాం



మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ టౌన్ : బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి ముప్పు ఏర్పడిందని, ఐక్యంగా రాజ్యాంగాన్ని రక్షించుకుందామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూటీఎఫ్ కార్యాలయంలో భారత రాజ్యాంగం, మతోన్మాదం, సామాజిక న్యాయం, కార్మిక వర్గ ఐక్యత అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ఎడ్ల సైదులు, అంబటి నాగన్న, కె.పర్వతాలు, పరిపూర్ణచారి, దండెంపల్లి సత్తయ్య, ఎండీ సలీం, గంజి మురళీధర్, పందుల సైదులు, అవుట రవీందర్, మహేష్, మత్స్యగిరి, శ్యాంసుందర్, శ్రీనివాస్, రామయ్య, లతీఫ్, అంజమ్మ, శ్రీదేవి, పాండు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు గొర్రెలు పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్

కేతేపల్లి : దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేయాలని కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గొర్రెల పంపిణీపై ప్రాథమిక గొర్రెల పెంపకందార్ల సంఘాల సభ్యులకు, అధికారులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో మొదటి విడత 592 మందికి గొర్రెలు పంపిణీ చేశారని, రెండో విడతలో 1485 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, పశు వైద్యాధికారులు నవజీవన్, మల్లయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్



ఆంజనేయులు

నాంపల్లి : నాంపల్లి మండల నూతన తహసీల్దార్‌గా ఏ.ఆంజనేయులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పెద్దఅడిశర్లపల్లి తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై నాంపల్లికి వచ్చారు. గతంలో పనిచేసిన తహసీల్దార్ చిలుకూర్ లాల్‌బహదూర్ పీఏపల్లి తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

కేతేపల్లి : టీఎస్‌పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్‌జానీ అన్నారు. సోమవారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతుకలను ప్రభుత్వం పోలీసులతో అణచివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డిపో మేనేజర్ వెంకటమ్మ

చిట్యాల : సురక్షితమైన ప్రయాణంతోపాటు విద్యార్థులకు, సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటమ్మ కోరారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో సోమవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో గ్యారేజ్ ఇన్‌చార్జ్ యాసిన్ అలీ, ఏడీసీ మదనాచారి, సూపర్‌వైజర్ సుధాకర్, సంతోష్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని నల్ల గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో ఇటీవల ప్రమాదశాత్తు మరణించిన పార్టీ కార్యకర్త రమేష్‌చారి కుటుంబ సభ్యులకు మంజూరైన రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం వారి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 60 లక్షల మంది కలిగిన కుటుంబం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మారగోని గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక దుకాణాల యజమానులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అనంతరం 100 పడకల వైద్యశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ గర్శకోటి సైదులు, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.



నకిరేకల్ : రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బలగం సినిమా వీక్షించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని హైస్కూల్ రోడ్డులో సోమవారం బీఆర్ఎస్ యువజన నాయకులు ఏర్పాటు చేసిన బలగం సినిమాను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, జెనిగె నాగరాజు, నడింపల్లి మహేష్, నరేష్, జినుకల కార్తిక్, వినయ్, బొబ్బలి మల్లేషం, శ్రవణ్, నడింపల్లి మల్లేషం తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు కేంద్రం ప్రారంభం

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. సోమవారం మండలంలోని మాధవ యడవల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బొక్క కనకమ్మభూపాల్‌రెడ్డి, సర్పంచ్ సామ నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పేద ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి : పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేసిందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో నిర్మించిన 64 డబుల్ బెడ్ రూం ఇళ్లకు సోమవారం డ్రా పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, తహసీల్దార్ పులి సైదులు, డిప్యూటీ తహసీల్దార్ మురళీధర్ తదితరులు ఉన్నారు.

ఈద్గా వద్ద మౌలిక వసతులు కల్పిస్తాం

నల్లగొండ టూటౌన్ : రంజాన్ పండుగకు ఈద్గా వద్ద అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి అన్నారు. నల్లగొండ పట్టణంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాను సోమవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మూడు ఈద్గాలు ఉన్నాయని, వాటిల్లో పరిశుభ్రత, తాగు నీటి సౌకర్యం, భవనాలకు రంగులు వేయిస్తామన్నారు. రంజాన్ పండుగలోపు ఈద్గా లోపల రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు. రంజాన్ వేడుకల సందర్భంగా ఈద్గాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. అనంతరం భాస్కర్ టాకీస్ వద్ద అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ నరసింహారెడ్డి, ఏఈలు దిలీప్, ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజాఅలీ, శంకర్, జేపీఓ ఖాదర్ పాల్గొన్నారు.



రంజాన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

12న ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఈ నెల 12వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ చిట్యాల మండల ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. చిన్నకాపర్తి, పెద్దకాపర్తి, బోయగుబ్బ, వెలిమినేడు, సుంకెనెపల్లి, ఏపూరు, గుండ్రాంపల్లి, పేరేపల్లి, ఆరెగూడెం, పిట్టంపల్లి, బొంగోనిచెరువు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

శాలిగౌరారం : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మండల కేంద్రానికి చెందిన మాదు నాగరాజు తన పుట్టినరోజు సందర్భంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రతినిధులు రామ్మూర్తి, కర్ణాకర్, వినయ్‌కుమార్,, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలన్నీ ఒకేరోజు ప్రారంభించాలి

కనగల్ : మండలంలో ఏర్పాటుచేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ఒకే రోజు ప్రారంభించాలని కనగల్ మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే కొనుగోళ్ల ఆలస్యం అయ్యాయని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం : మండలంలోని ఉప్పలంచ గ్రామానికి చెందిన పది మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం టీ పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కిరణ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, ఆకారం సర్పంచ్ కందాల సమరంరెడ్డి, మాధారంకలాన్ ఎంపీటీసీ సోముల జనార్దన్, దండ అశోక్‌రెడ్డి, నక్క మల్లేష్, గోదల వెంకట్‌రెడ్డి, రాచకొండ రాజు, కత్తుల పరమేశ్, ఎర్కలి నరేశ్, కత్తుల జంపయ్య, రాచకొండ సైదులు, మందుల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

కట్టంగూర్ : మండలంలోని దుగినవెల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో సోమవారం రూ.50వేల విలువ చేసే ఉయ్యాల, జారుడుబండను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనం సైదమ్మదుర్గయ్య, విద్యా కమిటీ చైర్మన్ వనం రాంబాబు, ఎంఈఓ మేక నాగయ్య, హెచ్ఎం ఎం.భాస్కర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, సతీష్‌కుమార్, కేవీ ప్రసాద్, అశోక్‌రెడ్డి, జిల్లా గవర్నర్ మోహన్‌రావు, భీమయ్య, దాతలు అపర్ణచంద్రశేఖర్, ఉపాధ్యాయులు సరిత, రాధిక ఉన్నారు.



ఉయ్యాల ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు